
# ఉద్యోగాల ఊచకోత



జనవరిలో 50 వేల మందికి టెక్ కంపెనీల ఉద్వాసన
నేడు మరో 3 వేల మందిని ఇంటికి పంపనున్న 'మెటా'
› 6


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


నిపుణ Guide to Excellence
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 10.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 246 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సోమవారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 6-16. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 6-58 వరకు. నక్షత్రం: పునర్వసు సాయంత్రం 6-01 వరకు. వర్జ్యం: రాత్రి 2-11 నుంచి రాత్రి 3-49 వరకు. రాహుకాలం: ఉదయం 8-12 నుంచి ఉదయం 9-38 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి పగలు 3-57 వరకు. అమృతకాలం: పగలు 3-35 నుంచి సాయంత్రం 5-12 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





తెలంగాణ భవన్‌లో ఆదివారం బీసీ కులగణనపై జరిగిన సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, జోగు రామన్న, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, వివేకానందగౌడ్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, నేతలు నారదాసు లక్ష్మణ్‌రావు, బాజిరెడ్డి, భగత్, భిక్షమయ్య గౌడ్, తుల ఉమ, బాలరాజ్ యాదవ్, రవీందర్ సింగ్, శుభప్రదపటేల్, రాకేశ్, జాజాల సురేందర్, నన్నపునేని నరేందర్, కిశోర్ తదితరులు

# రీ సర్వే చేయాల్సిందే

## బీసీ జనాభాను 5.5% తక్కువగా చూపించి కాంగ్రెస్ దగా: కేటీఆర్

- కులగణన తప్పులతడక.. నివేదిక చిత్తుకాగితం
- బీసీల జనాభాను కావాలనే తగ్గించిన సర్కార్
- 22లక్షల మంది లేనట్టుగా చూపడం దారుణం
- సంక్షేమ పథకాల్లోనూ వారి వాటా తగ్గుతది
- చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ సవరణ సాధ్యమే
- కామారెడ్డి డిక్లరేషన్‌కు వాళ్లే తూట్లు పొడిచారు
- కాంగ్రెస్ అన్యాయాన్ని జనంలోకి తీసుకెళ్తాం
- మండలాలు, నియోజకవర్గాలవారీగా భావజాల వ్యాప్తికి పటిష్ట చర్యలు చేపడుతాం
- బీఆర్‌ఎస్ బీసీ నేతలతో సమావేశం తర్వాత మీడియాతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



### బీసీలకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

*బీసీల సంఖ్యను కావాలనే తగ్గించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, రేషన్‌కార్డుల్లో, ఇండ్ల కేటాయింపుల్లో, ఆరు గ్యారెంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని బలహీన వర్గాల బిడ్డలు ఆందోళనతో ఉన్నారు. శాస్త్రీయంగా మళ్లీ రీసర్వే చేయాలి. సాకులు వెతకడానికి అవకాశం ఇవ్వకుండా సర్కారు చూడాలి.*

*- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక, అశాస్త్రీయం, అర్థరహితం అని, అది చిత్తుకాగితంతో సమానమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు మండిపడ్డారు. 15 నుంచి నెల రోజుల్లో శాస్త్రీయంగా మళ్లీ రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. సాకులు వెతకడానికి అవకాశం ఇవ్వకుండా తామంతా సర్వేకు సహకరిస్తామని స్పష్టంచేశారు. బీసీల జనాభాను కావాలనే తగ్గించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం పార్టీ బీసీ నేతలతో సమావేశమైన › 2వ పేజీలో

# బీసీ జనాభా తగ్గలే.. మీరే పేర్లు ఎక్కించుకోలే!

సర్వే జరిగేటప్పుడు ఎక్కడున్నారు?.. ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నరా!
సర్వే లెక్కలపై సర్కారు వితండవాదం.. కుల సంఘాలపైనే ఎదురుదాడి
నిబంధనల మేరకే చేశామంటూ దాటవేత.. తప్పుబడుతున్న బీసీ నేతలు

*'బీసీ జనాభా ఏమీ తగ్గలె.. బీసీలే కావాలని సర్వేలో పేర్లు ఎక్కించుకోలే.. సర్వే జరిగేటప్పుడు ఎక్కడికిపోయింద్రు? తీరా ఇప్పుడొచ్చి అడుగుతున్నరు'.. ఇదీ అసమగ్ర సర్వే నివేదికపై ప్రశ్నిస్తున్న బీసీ సంఘాల నేతలు, మేధావులకు ప్రభుత్వ పెద్దల దబాయింపు. సర్వే సమయంలో మాట్లాడలేదేమంటూ బీసీ నేతలనే సర్కారు నిందిస్తున్నది. తప్పులు ఎత్తిచూపితే వాటిని సరిదిద్దుకోకుండా ఎదురుదాడికి దిగడమేమిటని ప్రభుత్వంపై కులసంఘాలు నిప్పులు చెరుగుతున్నాయి.*

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): సర్వే గణాంకాలపై ప్రభుత్వ పెద్దలు వివిధ వేదికలపై ఒక్కొక్కరు ఒక్కో తీరుగా ఎదురుదాడికి దిగుతున్నారు. గతంలో ఎలాంటి సర్వే నివేదికలు, ప్రామాణికమైన బీసీ గణాంకాలు లేవని, ప్రస్తుత సర్వే లెక్కలే కచ్చితమైనవి అంటూ ప్రభుత్వ పెద్దలు దబాయిస్తున్నారు. జాతీయ సర్వే నివేదికలు, ఇతర ప్రభుత్వ అధికారిక డాటా కన్నా.. రాష్ట్ర జనాభా ప్రస్తుతం దాదాపు 60 లక్షలకు పైగా తగ్గిందని బీసీ ప్రతినిధులు అడిగితే రాష్ట్ర జనాభా వృద్ధిరేటు తగ్గిందంటూ దాటవేస్తున్నారు. సర్వేకు సహకరించలేదని బీసీలపైనే నిందలు › 3వ పేజీలో

### సర్వే లెక్కలను సవరించాల్సిందే

- తర్వాతే స్థానిక ఎన్నికలు పెట్టాలి
- కులాలవారీ వివరాలు తెలపాలి
- స్థానికంలో 42% కోటా ఇవ్వాలి
- మోసగిస్తే కాంగ్రెస్‌కు బుద్ధిచెప్తం › 2
- 'నమస్తే తెలంగాణ'తో మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

### మణిపూర్ సీఎం రాజీనామా

అల్లర్లను ప్రోత్సహించారని బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు
బీజేపీ పాలిత ఈశాన్య రాష్ట్రంలో అనూహ్య పరిణామం › 6



### సెలవుల్లో కూల్చుడేంది?

ఎన్నిసార్లు చెప్పినా మీ తీరు మారదా? › 7
హైడ్రాను నిలదీసిన హైకోర్టు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 | 97 | 173 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 119 | 196 |

Conditions Apply
Issued in the interest of consumers

IIFL FINANCE
కల మీది. గోల్డ్ లోన్ మాది.
తక్కువ వడ్డీ రేట్లు*
*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి
63 9111 9111


● నీరందక.. నెర్రెలు!



జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన చెవ్వ సోమయ్య రెండెకరాల పొలం సాగునీరందక ఇలా నెర్రెలు బారింది. పదేండ్లు సాగునీటికి ఏ ఇబ్బందీ లేకుండా సాగిపోయిందని, ఇప్పుడు నీటి గోస తప్పట్లేదని సోమయ్య కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు. నిరుడు ఓ బోరు 350ఫీట్లు వేయగా, ఈ ఏడాది మరో బోరు 550ఫీట్ల వరకు వేశాడు. రెండింటిలోనూ నీళ్లు పడలేదు. కండ్లముందే పంట ఎండుతున్నదని ఆ రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు.

# భరోసాకు మళ్లీ బ్రేక్!

## 26న ఓసారి.. 5న మరోసారి.. నెక్ట్స్ ఎప్పుడో!

- ఎకరం వరకు పెట్టుబడి సాయం పంపిణీ చేసినట్టు ప్రభుత్వం ప్రకటన
- ఎకరం వరకూ ఎంతమందికి ఇచ్చారో నేటికీ తెలియని పరిస్థితి
- మిగతావారికి ఎప్పుడు ఇస్తారో స్పష్టత కరువు.. సర్కారు తీరుపై రైతుల ఆగ్రహం
- ఇవ్వాల్సిన మొత్తం రూ.8,400 కోట్లు.. ఇంతవరకు ఇచ్చింది 1,126 కోట్లే

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): యాసంగి సీజన్ రైతుభరోసా మళ్లీ ఆగిపోయింది. గత నెల 26న పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో కొంతమంది రైతులకు రైతుభరోసా జమచేసిన సర్కారు ఆ తర్వాత 10 రోజులకు అంటే ఈ నెల 5న ఎకరం భూమి ఉన్న రైతులకు ఇచ్చినట్టు ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ నిలిపివేసింది. 6వ తేదీన రెండు ఎకరాల రైతులకు రైతుభరోసా అందాలి. కానీ, ఐదు రోజులు గడుస్తున్నా.. రైతుల ఖాతాల్లో పైసా జమ కాలేదు. ఈ విధంగా యాసంగి రైతుభరోసా పంపిణీ ఆగుతూ సాగుతున్నది. ఈ యాసంగిలో సుమారు 1.5 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.8,400 కోట్లు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా వెల్లడించారు. అయితే ఇప్పటి వరకు కేవలం 21.45 లక్షల మంది రైతులకు రూ.1,126.54 కోట్లు మాత్రమే › 8వ పేజీలో

### నేడు కోస్గిలో రైతు నిరసన దీక్ష

హాజరుకానున్న కేటీఆర్.. రోటిబండతండా ఫార్మా రైతులకూ సంఘీభావం › 3



### సన్నవడ్ల బోనస్‌కు ఎగనామం

- 48 రోజులైనా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం పైసలు జమ చేయలేదు
- రూ.432 కోట్లు విడుదల చేయాలి
- ఉత్తమ్ మాటలు ఉత్తర ప్రగల్భాలు
- రైతులను దగా చేసిన కాంగ్రెస్
- వరంగల్ రైతు డిక్లరేషన్ ఏమైంది?
- షరతుల్లేకుండా కందులు కొనాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ › 5

# అన్ని టెండర్లు ఆ మంత్రికేనా?

- క్యాబినెట్ సహచరుడితో మరో మంత్రి పనుల పంచాయితీ
- ఏడాదైనా తనకు పనులేవీ ఇవ్వకపోవడంపై అసంతృప్తి
- తన జిల్లా ప్రాజెక్టునూ ఆయనకే ఇస్తారన్న ప్రచారంపై కినుక
- దక్షిణ తెలంగాణ మంత్రుల కోల్డ్‌వార్‌పై కాంగ్రెస్‌లో చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): 'మొగుడు కొట్టినందుకు కాదు.. తోటి కోడలు నవ్వినందుకు' అన్నట్టుగా దక్షిణ తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రుల నడుమ టెండర్ల లొల్లి మొదలైంది. కోట్ల రూపాయల టెండర్లను దక్కించుకోవాలని ఏడాది కాలంగా ఎదురుచూసిన ఓ మంత్రికి ఇప్పుడు విసుగొచ్చిందట! అది కూడా తనకు పనులు దక్కలేదని కాదట! ఏ టెండర్లు చూసినా మరో మంత్రికే ఇస్తరా? అని గుర్రుగున్నరట. సాగునీటి ప్రాజెక్టులు.. రోడ్లు సహా అన్ని టెండర్లూ ఆయనకేనా? అని పనులు దక్కని మంత్రి తెగ ఆవేదన పడిపోతున్నారట! ఈ క్రమంలో సదరు మంత్రి జిల్లాలో ఓ సాగునీటి ప్రాజెక్టు టెండర్లు ఇప్పుడిప్పుడే పురుడు పోసుకుంటున్నాయి. దీంతో ఆ ప్రాజెక్టు టెండర్లన్నీ తనకే ఇవ్వాలని › 5వ పేజీలో



### తుపాకుల మోతతో దద్దరిల్లిన దండకారణ్యం

# 31 మంది ఎన్‌కౌంటర్


- ఎదురుకాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి.. మరో ఇద్దరికి గాయాలు
- బీజాపూర్‌లో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు
- మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ భేటీ సందర్భంగా ఘటన
- మృతుల్లో తెలంగాణ క్యాడర్ నేతలు.. 12 మృతదేహాలు స్వాధీనం
- 2026 మార్చికల్లా నక్సలిజం అంతం: హోంమంత్రి అమిత్‌షా

*దండకారణ్యంలో మరోసారి తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు-భద్రతా దళాలకు మధ్య జరిగిన భీకర పోరులో 31మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంపై పోలీసులు దాడి చేయడం కాల్పులకు దారితీసింది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు 40 రోజుల్లో 81 మంది నక్సల్స్ భద్రతాబలగాల కాల్పుల్లో మృతిచెందారు.* › 6



### 'ఆప్'ను కావాలనే ఓడించాం!

- హర్యానాలో దెబ్బకొట్టినందుకే ఢిల్లీలో కాంగ్రెస్ నష్టం చేకూర్చింది
- రెండు రాష్ట్రాల ఎన్నికల్లోనూ లబ్ధి పొందిన పార్టీ బీజేపీనే
- పీవీకి కాంగ్రెస్ చాలా చేసింది
- కేరళలో రేవంత్ వ్యాఖ్యలు › 5
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా అమలైనట్టు ప్రచారం



చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడికి దిగిన నిందితుడు వీరరాఘవరెడ్డి

### చిలుకూరు ప్రధానార్చకుడిపై దాడి

- రంగరాజన్ ఇంటికొచ్చిన 'రామరాజ్యం' సభ్యులు
- తమతో కలిసిరావాలని ఒత్తిడి
- సహకరించకుంటే నిన్నెవరూ కాపాడలేరంటూ హెచ్చరిక
- 20మందితో వెళ్లి దౌర్జన్యం › 3
- నిందితుడి అరెస్టు.. రిమాండ్